
AP 4PG 06 03 2025THURSDAY qxp_Layout 1 05-03-2025 10:05 PM Page 2



## వైయస్ జగన్ ను కలిసిన బొంబాయి రమేష్ నాయుడు



యాడికి, మార్చి 5 (అనంత ప్రభ)..
మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని యాడికి మండల వైసిపి నాయకుడు బొంబాయి రమేష్ నాయుడు బుధవారం విజయవాడలోని తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే పలువురు మాజీమంత్రులు మరియు జనరల్ సెక్రెటరీ సతీష్ రెడ్డిని కూడా కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు

## రోడ్డు ప్రమాదంలో సాక్షి జర్నలిస్టుకు గాయాలు



యాడికి, మార్చి 5 (అనంత ప్రభ)..
పెద్దవడుగూరు మండలం అప్పేచెర్ల గ్రామ సమీపంలో జరిగిన బైక్ యాక్సిడెంట్లో యాడికి మండల సాక్షి పత్రిక జర్నలిస్టు శ్రీనివాసులు గౌడ్ కు తీవ్ర గాయాలయ్యాయి. యాడికి మండలము చందన గ్రామంలో నివసిస్తున్న శ్రీనివాసులు గౌడ్ బుధవారం తెల్లవారుజామున చందన నుంచి గుత్తికి బైక్ లో బయలుదేరగా పెద్దవడుగూరు మండలం అప్పేచెర్ల గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం బైకును ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీనివాసులు గౌడ్ ను గుత్తికి తరలించగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం అనంతపురము ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడి వైద్యుల సూచన మేరకు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు.

## సర్వే నంబర్ 27 ను పరిశీలించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్



కూడేరు, మార్చి 5 (అనంత ప్రభ)..
కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కదదరకుంట గ్రామంలో సర్వేనెంబర్ 27 లో దళితులకు, కురుబలకు మధ్య భూ వివాదం తారసా-ధయికి చేరడంతో పంచాయతీ కాస్త ఉన్నత అధికారుల దృష్టికి వెళ్లడంతో భూ పరిష్కారానికై జిల్లాస్థాయి అదనపు విచారణ అధికారులను నియమించడంతో రెవెన్యూ శాఖ తరఫున స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను నియమించడంతో బుధవారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ కదదరకుంట గ్రామం లోనే సర్వేనెంబర్ 27 ను మండల ఇన్చార్జ్ తహసిల్దార్ మహబూబ్ బాషా తో కలిసి భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి (వివాదాస్పద) భూమికి సంబంధించిన పూర్వపరాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, మండల ఇంచార్జ్ తాసిల్దార్ మహబూబ్ బాషా, సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఎఫ్.పి షాపులు తనిఖీ చేసిన సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్



కూడేరు, మార్చి 5 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రము లోని బుధవారం రోజున సివిల్ సప్లై తహసిల్దార్ లక్ష్మీదేవి, డిప్యూటీ తాసిల్దార్ సూరి ప్రతాప్ యాదవ్ ఎఫ్ పి షాపులను తనిఖీ నిర్వహించారు. మండల కేంద్రంలోని 1, 2, 25 రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ షాపుల్లోని స్టాక్ నిలువల పరిమాణాన్ని పరిశీలించారు. అదేవిధంగా రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులకు బియ్యం, రాగులు, చక్కెర లాంటి సరుకులు సక్రమంగా పంపిణీ జరుగుతుందా లేదా అనే వాటిపై ఆరా తీశారు. అలాగే రేషన్ షాపులలోని బియ్యం ఎంత నిల్వ ఉన్నది, ఎన్ని క్వింటాళ్ళు రేషన్ పంపిణీ చేశారు.సంబంధించిన స్టాక్ రిజిస్టర్ల వివరాలను రేషన్ డీలర్లను అడిగి తెలుసుకున్నారు. రేషన్ డీలర్ షాపు వద్ద నోటీసు బోర్డులను తదితర అంశాలను పరిశీలించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని రవి కృప భారత్ గ్యాస్ ఏజెన్సీ ని పరిశీలించారు.లబ్ధిదారులకు ఎల్పిజి గ్యాస్ ను సిలిండర్ ధర 869.03 అందించాలని అధిక ధరలను వసూలు చేయరాదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీదేవి, డిప్యూటీ తాసిల్దార్ సూరి ప్రతాప్ యాదవ్, స్టోర్ డీలర్లు తదితరులు ఉన్నారు.

## సింగనమల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ: జనసేన తోట ఓబులేసు



శింగనమల,, మార్చి 5 (అనంత ప్రభ)
ఈనెల 14వ తేదీన పిఠాపురం వేదికగా నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సింగనమల మండల అధ్యక్షులు జనసేన తోట ఓబులేసు పిలుపునిచ్చారు.తోట ఓబులేసు మాట్లాడుతూ మన అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. హాజరు కావాలనుకున్న ప్రతి ఒక్కరికి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, ఆహుడా చైర్మన్ శ్రీ టి వరుణ్ వాహన సదుపాయం కల్పిస్తామన్నారు.అందరినీ సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేస్తామని తోట ఓబులేసు తెలుయజేశారు.జనసేన పార్టీ 12 ఆవిర్భావ దినోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయే సభగా మారుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు,మండల కమిటీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొనడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ కల్లు గీత పనివారుల సంఘము. ఎన్నిక



కూడేరు, మార్చి 5 (అనంత ప్రభ)
కూడేరు మండలం మండల కేంద్రంలోని అఖిలభారత్ కల్లు గీత కార్మిక సంఘము అనుబంధ సంఘంను వీరాంజి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి ఈ . రఘు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరాంజి ఆధ్వర్యంలో కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆఫీస్ బేరర్ అధ్యక్షులు కార్యదర్శి ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు గా
ఆర్. బుగ్గప్ప, కార్యదర్శిగా ఈ .వెంకటనారాయణ, గౌరవధ్యక్షులు కృష్ణమూర్తి, నాగేంద్ర ,ఈ. ముత్యాలు, ఈ. ఎర్రిస్వామి , ఉపాధ్యక్షులు గా ఈ .రాజు, సహాయ కార్యదర్శి గా ఈ .రాజు , కమిటీ నెంబర్స్ 20మందితో ఎన్నుకోవడం జరిగింది. కల్లుగీత పనివాళ్ళు ఎదుర్కొన్నటువంటి సమస్యల మీద టి.ఎఫ్టి .లైసెన్స్ దారుడికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈత చెట్లు పెట్టుకోవడానికి ఎక్సైజ్ నుంచే ఈత విత్తనాలు పంపిణీ చేయాలని అదేవిధంగా కళ్ళు గీత పనివారికి సంఘము గుర్తింపు కార్డు లు ఇవ్వాలని లేదంటే గుర్తింపు కార్డులు ఇచ్చేంత వరకు పోరాటము చేస్తుందని టి.ఎ.ఎఫ్.సి లో మెంబర్గా చేర్చడానికి టెస్టింగ్ పెట్టించే విధంగా ఎక్సైజ్ వాళ్ళతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని కార్మికులందరు ఐక్యమత్యంగా ఉండి మన సమస్యలు పరిష్కార దిశగా అందరూ ముందుకు సాగాలని ఏ కార్మికునికి సమస్య వచ్చిన ఆ సమస్య పరిష్కారం చేసే విధంగా మేము ముందు ఉ ంటామని ఈ కమిటీలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో. జిల్లా ఉపాధ్యక్షులు. డి.శంకరయ్య. తదితరులు పాల్గొన్నారు

## వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన దాసరి వెంకటరమణ



శింగనమల, మార్చి 5 (అనంత ప్రభ)..
సింగనమల మండలం వైయస్సార్ పార్టీ మాజీ రాష్ట్ర విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి మరియు నాగులగుడ్డం గ్రామానికి చెందిన దాసరి వెంకటరమణ ఈరోజు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తన నివాసంలో కలిశారు అనంతరం సింగనమల నియోజకవర్గం లో వైసీపీ నాయకులు కార్యకర్తల పరిస్థితిని గురించి వివరించారు
ఈ సందర్భంగా నాగులగుడ్డం దాసరి వెంకటరమణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తన నివాసంలో కలవడం ఎంతో సంతోషకరమని అన్నారు అలానే వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా ఎంతో ఆప్యాయంగా దాసరి వెంకటరమణ అని మాట్లాడించారని తెలిపారు తను చెప్పిన సమస్యను కు తగిన పరిష్కారం చూపుతామన్నట్లు అన్నారు అలానే సింగనమల నియోజకవర్గం లో వైసీపీ ఎమ్మెల్యేను గెలిపించిన తర్వాతనే మరొకసారి మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ని కలుస్తామని నాగులగుడ్డ దాసరి వెంకటరమణ తెలిపారు వైసిపి పార్టీ కోసం కార్యకర్తల కోసం నాయకుల కోసం ముందుండి కష్టపడి పార్టీ కోసం మరెన్నో సేవలు చేస్తామని అన్నారు.

## నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, మార్చి 5 (అనంత ప్రభ)..
నియోజకవర్గ విషయాల పై మాట్లాడారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని విద్యాభివృద్ధి గురించి చర్చించారు. మంత్రి లోకేష్ సలహా సూచనలు తీసుకున్నారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులు గురించి కూడా మంత్రి లోకేష్ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సూచించారు. అలాగే నియోజకవర్గ టిడిపి కుటుంబ సభ్యులు, కార్యకర్తల సంక్షేమం పై శ్రద్ధ ఉంచాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సూచించారు.

## నాగాభరణం పై ఊరేగిన శ్రీ చంద్రమౌళీశ్వరుడు. నేడు నెమలి వాహనోత్సవం



ఉరవకొండ, మార్చి 5 (అనంత ప్రభ)..
గవిమఠ సంస్థానంలో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. వేడుకల్లో భాగంగా మొదటి రోజు కంకణ ధారణ జరిగింది. వేడుకల్లో భాగంగా రెండవ రోజు బుధవారం ఉదయం
గవి సిద్దేశ్వర దేవస్థానంలో స్వామివారికి సుప్రభాత, పంచామృతాభిషేకాలు జరిగాయి. రాత్రికి శ్రీ చంద్రమౌళీశ్వరుడి ఆభరణమైన నాగాభరణం పై పురవీధుల గుండా ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు.
స్వామివారిఉత్సవ విగ్రహాలను రథంపై ప్రతిష్ఠాపించారు. ప్రతిష్ఠాపన పూజలు చేసిన అనంతరం రథాన్ని గవి మఠ సంస్థానం నుంచి స్థానిక ఎదురు బసవేశ్వర గుడి వరకు లాగారు. ఓం హర హర శంభో అంటూ భక్తి ప్రపత్తులతో రథాన్ని లాగారు.
ఈ కార్యక్రమంలో ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి, దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కే రాణి, సిబ్బంది సీనియర్ ఉద్యోగస్తులు ఏళ్ల నారాయణస్వామి, గుగ్గిళ్ల గోపి, రఘు, గణేష్ భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
-నేడు నెమలి వాహన ఉత్సవం : బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు గురువారం భక్తులు నెమలి వాహనోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటారని దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ కే రాణి తెలిపారు.




## గ్రౌండ్ వ్యాలిడేషన్ పనులను తనిఖీ చేసిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



కూడేరు, మార్చి 5 (అనంత ప్రభ)..
కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని పి. నారాయణపురం సచివాలయం నందు రీ సర్వే అధికారులు గ్రౌండ్ వ్యాలిడేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఇటీవల జయపురం గ్రామ రెవెన్యూ నందు భూముల రీ సర్వే లో రైతులకు నోటీసు అందజేసి భూములు కొలవడం అందరికీ తెలిసిన విషయమే, తదుపరి భూముల గ్రౌండ్ ట్రూతింగ్ జరిగిన రైతుల భూములకు సంబంధించి గ్రౌండ్ వ్యాలిడేషన్ కార్యక్రమం జరుగుతుండడంతో బుధవారం రోజున గ్రౌండ్ వ్యాలిడిషన్ పనులను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ మాట్లాడుతూ రీ సర్వే పూర్తి అయిన రైతులందరూ గ్రౌండ్ వ్యాలిడేషన్ కార్యక్రమంలో భూముల మధ్య వ్యత్యాసం ఒక 5 సెంట్లు అటు ఇటు తేడాతో ఒకరికి ఒకరు సమన్వయంతో సమస్య పరిష్కారం కోసం రీ సర్వే అధికారులకు సహకరించి గ్రౌండ్ వాలిడేషన్ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్ , మరియు తహసీల్దార్, మహబూబ్ బాషా, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, పి నారాయణపురం గ్రామ సర్పంచ్ హనుమంతు రెడ్డి, మండల సర్వేయర్, ఆయేషా సిద్ధికి సర్వే సిబ్బంది, రాము, ఓబుళపతి, శివ, అశ్విని, గీత గ్రామ రెవెన్యూ అధికారి గోపాల్ రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల ప్రిన్సిపాల్ ను తక్షణమే సస్పెండ్ చేయాలి..




ఉరవకొండ, మార్చి 5 (అనంత ప్రభ)..
ఉరవకొండ పట్టణంలో శివరాం రెడ్డి కాలనీలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లో అపరిశుభ్రత తాండవిస్తోంది. విద్యార్థి నలపట్ల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్దు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నందు, అరుణ్ రషీదులు ఆరోపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
సుమారుగా 3000 వేలు మంది విద్యార్థినిలు విద్యను అభ్యర్థిస-ుత్నారు,అడుగడుగునా ఆపరిశుభ్రత తాండవిస్తుందని ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా చెప్పనా నిర్లక్ష్యంగా నిధులు నిర్వహిస్తున్నారని మండి పడ్డారు ,పాఠశాల చుట్టూ మైదానంలో పిచ్చి మొక్కలు పెద్ద కాంపౌండ్ ఎత్తు పెరిగిన, కూడా పట్టించుకున్న పాపాన పోలేదు , బాత్రూంలో అయితే దుర్వాసన వెదజల్లుతున్నా పట్టించుకోవడంలేదు మురికి కాలువలో చెత్త చెదారం పడి దుర్వాసనతో,దోమలు విపరీతంగా కుట్టడంతో అనారోగ్యం పాలు కావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క ఏమో జిల్లా అధికారులు మాత్రం పాఠశాలలో శుభ్రతపరచండని అధికారులు తెలియజేస్తే పాఠశాలలో ఉన్న ప్రిన్సిపాల్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ నేతలు మండిపడ్డారు. ప్రిన్సిపాల్ పై తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని జిల్లా అధికారులకు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు, పట్టణ నాయకులు న%శీ%దూ, అరుణ్ రషీద్ నాయకులు, తరుణ్, వంశీ,అశోక్, విష్ణు,తదితరులు పాల్గొన్నారు...

## రైతు ధర్నాను విజయవంతం చేయండి - ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలి



ఉరవకొండ, మార్చి 5 (అనంత ప్రభ)..
ఉరవకొండ మండలంలో ఆటో జాత తో 12 గ్రామాల్లో రైతు సంఘం నాయకులు పర్యటించి ఏడో తారీఖు జరగబోయే పాదయాత్ర జయప్రదం చేయాలని పెద్ద ఎత్తున రైతులు కౌలు రైతులు, కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ మధుసూదన్నాయుడు మాట్లాడుతూ మిరప రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి, క్వింటా 50వేలతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. రెండు సంవత్సరాలుగా మిరపకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రోజు రోజుకు ధర పడిపోతుండడంతో ఏసీ గోడౌన్ లలో మిరప పంట నిల్వ చేసుకుని చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నారు. ప్రస్తుత ధర గోడౌన్ల బాడుగ కట్టడానికి కూడా వచ్చే పరిస్థితి లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు. గిట్టుబాటు ధర ప్రకటించకుండా రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు ప్రస్తుత మద్దతు ధర రూ.11780 రైతులకు గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేదు, రైతుల వద్ద ఉన్న పంట కొనుగోలు చేయకుండా ప్రధానంగా ఎగుమతులు చేయడానికి అనుమతులు లేకపోవడంతో వ్యాపారులు ధరలు తగ్గించారు. గత మూడు సంవత్సరాల ముందు 60 నుండి లక్ష రూపాయలు పలికిన ధర ప్రస్తుతం 20 వేల లోపు మాత్రమే వుండడం దారుణం. ఒకవైపు పంటపెట్టుబడి ఖర్చులు పెరిగిపోతుంటే మరోవైపు ధర భారీగా తగ్గిపోవడం రైతులు నట్టేటమునిగిపోతున్నారు. ఎకరాకు 30 క్వింటాలు దిగుబడి రావలసి వుండగా ఈ సంవత్సరం అతివృష్టి అనావృష్టి వల్ల అత్యధిక ప్రాంతాల్లో 5 క్వింటాళ్లు కూడా రాలేదు. కావున ప్రభుత్వం జోక్యం చేసుకొని మిరప పంటను క్వింటాల్ 50 వేల తో కొనుగోలు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు పంట నష్ట పరిహారం ఇవ్వాలి. గత రెండు సంవత్సరాలుగా ఏసీ గోడౌన్ లలో నిలువ చేసుకున్న బాడుగలను ప్రభుత్వమే చెల్లించి మిరప రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు నెట్టెం మధుసూదన్ నాయుడు ముస్తూరు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జీ సీనప్ప మురళి వీరాంజనేయులు రామాంజనేయులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఎడి స్కూల్ ప్రిన్సిపాల్ పై చర్యలకు డిమాండ్ - చోద్యం చూస్తున్నారు అంటూ డీ ఈ ఓ



ఉరవకొండ, మార్చి 5 (అనంత ప్రభ)..
అనంత జిల్లా కేంద్రంలో వడియం పేట వద్ద నిర్వహిస్తున్న ఏడి స్కూల్ ప్రిన్సిపాల్ విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస-ుత్నారు అంటూ దళిత గిరిజన పోరాట వ్యవస్థాపక అధ్యక్షులు రాకెట్ల చందు నాయక్ ఆరోపించారు.
ఆయన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాకెట్ల చందు నాయక్ మాట్లాడారు..
ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ
తపోవనం వడియం పేట దగ్గర ఉన్న ఎడి స్కూల్ ప్రిన్సిపాల్ విద్యార్థులు పట్ల అసభ్య పదజాలంతో దూషిస్తున్నారన్నారు. బకాయి ఫీజులు చెల్లించని వారిని బాత్రూంలో కూర్చోబెట్టి పరీక్షలు రాయిస్తున్నారని మండిపడ్డారు. దీంతో విద్యార్థులు మానసికంగా కుంగి పోతున్నట్లు వారు మండిపడ్డారు.
దీంతో బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు కుల సంఘం నాయకులను ఆశ్రయించారన్నారు. కుల సంఘం నాయకులు ప్రిన్సిపాల్ అకృత్యాలను ఖండించగా నా మాటే శాసనంగా అహంకార ధోరణి పద్ధతి చేస్తున్నారని సంఘం నేతలు ప్రిన్సిపాల్ తీరును తప్పుపట్టారు.
విద్యాబుద్ధులు సత్ప్రవర్తన నేర్పించాల్సిన ప్రిన్సిపాల్ దుర్భాషలాడటం, విద్యార్థులను మానసిక వేదనకు గురి చేయటం తగదన్నారు. ఈ విషయమైడీ ఈ ఓ ప్రసాద్ బాబు దృష్టికి తేగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో చోద్యం చూస్తున్నారు అంటూ నాయకులు ఆరోపించారు.
జిల్లా కేంద్రంలో అనేక ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వేధింపులు తాళలేక విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఏ ఒక్క యా-జమాన్యంపై ఇప్పటివరకు డివో చర్యలు తీసుకున్న పాపాన పోలేదన్నారు. తక్షణమే యాజమాన్యంపై ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని దళిత గిరిజన పోరాటం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి పోతులయ్య రాష్ట్ర కార్యదర్శి శ్రీ సురేష్ కల్లూరు ఆనంద్ తదితరులు హెచ్చరించారు.